# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## తిరుచ్చిపై శ్రీదేవి భూదేవి సమేతంగా సుందరరాజస్వామి

తిరుచానూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:
తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సుందర రాజస్వామి జన్మ నక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆదివారం తిరుచుపై శ్రీదేవి భూదేవి సమేతంగా సుందరాజస్వామి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి సహస్రనామార్చన నిత్య అర్చన నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను సుందరంగా అలంకరించి తిరుచుపై కొలువు తీర్చారు. అనంతరం స్వామి అమ్మవార్లు తిరువీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు కర్పూర నీరాజనంతో స్థానికులు భక్తులు స్వామి అమ్మవార్ల కరుణ కటాక్షాలకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవరాజులు, సూపర్డెంట్ రమేష్, ఏవీఎస్ఓ రాధాకృష్ణ, వాన ఇన్స్పెక్టర్ సుభాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ ఎఫెక్ట్

- మండల ప్రధాన కేంద్రాల్లో అధికారులు మకాం
- ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం
- అధికారులుఅప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్





చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:
నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను వాయుగుండం ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశాలు వుండటంతో అధికారులు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. దిత్వా తుఫాను ప్రభావ పరిస్థితులను పక్కాగా ఎదుర్కోవడానికి ఆదివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాను సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై మండలాలు, శాఖల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి, సోమవారం రోజు జిల్లాలో భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, గ్రామ సచివాలయ సిబ్బంది అందరు ప్రధాన కేంద్రాల్లో వుండాలని ఆదేశించారు. జిల్లాలో 14 మండలాల్లో 168 గ్రామాల్లో దిత్వా తుఫాను ప్రభావం వుండే అవకాశం వుందని, జిల్లాలో ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. నీటి పారుదల, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, ఆర్‌అండ్‌బి, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు అప్రమత్తంగా వుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

### నేడు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 30 ప్రభాతవార్త :
దిత్వా తుఫాన్ కారణంగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, తిరుపతి వారి ఆదేశాల మేరకు నేడు సోమవారం రోజున జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ , ప్రైవేట్ , అన్ ఎయిడెడ్ పాఠశాలలకు, అంగన్ వాడీలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు తెలియజేశారు.

### వెంకటగిరిలో భారీ వర్షాలు - స్తంభించిన ప్రజాజీవనం

వెంకటగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త
ద్విత్వ తుఫాను కారణంగా వెంకటగిరి ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండడంతో ప్రజాజీవనం స్తంభించింది. వారి వర్షాల కారణంగా చెరువులు నిండడంతో ఎక్కడ తెగుతాయని రైతులు ఆందోళన చేస్తున్నారు. కైవల్య నది, గొడ్డేరు వాగులకు భారీ వర్షం కారణంగా వరదొచ్చింది. రెండు రోజులు పాటు ఇస్తారని తుఫాను కారణంగా వర్షాలు పడతాయని తెలియడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం వల్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షం వల్ల ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అధికారులు తుఫాన్ నష్టం జరగకుండా పర్యవేక్షణ చేపట్టారు. ఇప్పుడిప్పుడే వరినాట్లు రైతులు వేస్తున్నారు. తుఫాను కారణంగా భారీగా వర్షం పడుతుంది.



## తిరుపతికి మరింత పరపతి!

### రాయలసీమ ఆర్థికజోన్ కేంద్రంగా నిర్ణయం



ప్రభాతవార్త-తిరుపతి:
ప్రపంచప్రఖ్యాతిగాంచిన యాత్రాస్థలం, పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న తిరుపతిస్మార్ట్‌సిటీ రాయలసీమ ఆర్థిక జోన్ ప్రధాన కేంద్రంగాకూడా గుర్తింపు దక్కించుకుంది. తిరుపతిని అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తున్న కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అందుకు అవసరమైన చర్యలు తీసుకుంది. ఇప్పటికే ఆంఅర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్థాయిలో రైల్వేస్టేషన్ తీసుకువచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఆర్థికజోన్‌లలో రాయలసీమ ప్రాంతాలకు తిరుపతిని కేంద్రంగా ప్రకటించింది. ఆధ్యాత్మికనగరం తిరుపతి ప్రధాన కేంద్రంగా తొమ్మిదిజిల్లాలు తిరుపతి,చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, నెల్లూరు, అనంతపురం, సత్యసాయిజిల్లాలు రాయలసీమజోన్ క్రిందకు వచ్చాయి. ఈ ప్రాంతాలన్నీ ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు, పరిశ్రమలు తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మరింతగా లభించనున్నాయి. ఆర్థికజోన్‌తో పలు కమిటీలు, అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం కానున్నాయి. ఈ కమిటీలో సీనియర్ ఐఏఎస్‌అధికారి సిఈఓగా వ్యవహరించనున్నారు. ఆయన నేతృత్వంలో మంత్రులు, ఎంఎల్‌ఎలు సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కమిటీలో జిల్లా కలెక్టర్‌లు, నగరపాలక సంస్థ కమిషనర్లు, అధికారులు సలహామండలిలో నియమితులు కానున్నారు. అభివృద్ధి పూర్తిగా ఒకచోట పరిమితం గాకుండా జోన్‌లవారీగా ఆర్థిక అభివృద్ధి జరిగేందుకు ఈ ఆర్థికజోన్‌లు మరింత దోహదపడతాయని ఓ అధికారి అభిప్రాయం వెలిబుచ్చారు. మరీ తిరుపతిలో అందుకు నూతన కార్యాలయం భవనాలు, సమీకరణాలు కూడా సమకూర్చుకునే పనిలో అధికారయంత్రాంగం సిద్దంకానుంది. ఇప్పటికే తిరుపతికి తిరుమల పుణ్యక్షేత్రం అదనపు ప్రాధాన్యత గుర్తింపుఉంది. ఆర్థికజోన్‌లో కేంద్రంగా తిరుపతిని ప్రభుత్వం గుర్తించడంతో మరింతగా అభివృద్ధి పరుగు పెట్టే సూచనలు ఉన్నాయి. తిరుపతి నగరం విస్తరించడం, జనాభా కూడా ఆరేడులక్షలమందిపైగా చేరడం, అపార్టుమెంట్లు, కాలనీలు వంటివి వెలుస్తుండటంతో మహానగరంగా కూడా అడుగులేస్తోంది. ఈ సమయంలో తిరుపతి ఆర్థికజోన్ కేంద్రం కానుండటం తిరుపతిఖ్యాతి మరింత రెట్టింపవుతుందనేది ఆర్థికనిపుణుల అభిప్రాయం.

## దళవాయి చెరువులో మట్టి దోపిడీ

### హైవే రోడ్డు పేరిట అడ్డగోలుగా ఎర్రమట్టి పగలు రాత్రి రవాణా



తిరుపతిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:
తిరుపతిరూరల్ మండలం పెరుమాళ్ళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దళవాయి చెరువులో నెలలు తరబడి అక్రమ మట్టి రవాణా జరుగుతున్నా...ఇరిగేషన్ అధికారుల నుంచి చీమంత కూడా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. చెరువును కాపాడాల్సిన రోజువారీ పహారగా అధి కారులు ఉండాల్సిన చోట...ఒక బిజెపి నేత అడుగుపెడుతూనే తవ్వకాలు యంత్రాలు గర్జిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

### చెరువుపై కన్నేసిన కాంట్రాక్టర్

పూతలనట్టు - నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణ పనులకు కాంట్రాక్టు పొందిన ఆ బిజెపి నేత 'హైవే రోడ్డు పనులకు మట్టి కావాలి' అనే సాకుతో దళవాయి చెరువుపై కన్నేసాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వందల కొలది టిప్పర్లతో మట్టిని విక్రయించి కోట్లాది రుపాయాలు కొల్లగొడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

### పెద్దపెద్ద మృత్యు గోతులు...ఎవరు చూడనట్లు...అధికారుల మూగవేషం

దళవాయి చెరువులో నెలలు తరబడి భారీ హిటాచీలతో దాదాపు 30,40 అడుగుల లోతు వరకు తవ్వేసారని స్థానికులు చెబుతున్నారు. పగటిపూట హైవే రోడ్డు పనులకు మట్టిని తరలిస్తుం డగా...సందిట్లో సడేమియాగా రాత్రి వేళలలో ఇటుకబట్టీలకు మట్టిని తరలిస్తున్నారు. చెరువు కట్ట ఇప్ప టికే బలహీనంగా ఉందని, వర్షాలు పడి వరదలు వస్తే ...చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందంటున్నారు. ఇప్పటికైన ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు మూగవేషం విడనాడి...అక్రమ మట్టి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. స్పందించకుంటే అధికారులపై అనేక అనుమానాలు తలెత్తే అవకాశం ఉంది. పైన పేర్కొన శాఖలు పూర్తిగా నిశ్శబ్దంలో ఉంటూ ముడుపులు మాట్లాడుతున్నాయే గానీ అధికారులు మాత్రం మాట్లాడటం లేదని విమర్శలకు బలం చేకూరుతున్నాయి.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇక అన్‌లైన్ సేవలు



శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో సాంకేతిక పరిజ్ఞానంతో దళారుల ఆటకట్టించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదివారం తెలిపారు. ఇక శ్రీకాళహస్తీశ్వరుని సేవలను సులభ తరం చేయటానికి భక్తులను దళారుల దోపిడి నుంచి కాపాడటానికి 'ఆన్‌లైన్ సేవలకు'శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. ఆన్‌లైన్ బుకింగ్ వివరాలను వాట్స్‌ప్ నెంబర్ 9552300009కు సంప్రదించాలని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖ సారధ్యంలో భక్తులకు మెరుగైన సేవలను అందించుటకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రముఖ దేవస్థానాలలో సేవలు దర్శనం, ప్రసాదం, వసతి సౌకర్యాన్ని నమోదు చేసుకొనుటకు 'అన్‌లైన్ సేవల బుకింగ్ వ్యవస్తను అందుబాటులోకి తీసుకొస్తుందని వివరించారు. భక్తులు తమ మొబబైల్ ఫోన్ ద్వారా ఇంటి నుంచే సులభంగా సేవలను బుక్ చేసుకొని దేవాదాయశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తిరుమలకు డీజిల్ ,పెట్రోల్ వాహనాలు బ్యాన్!?

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:
కాలుష్యతాన్ని నియంత్రించడంలో భాగంగా పుణ్యక్షేత్రం తిరుమలకు పాత డీజిల్, పెట్రోల్‌తోనడిచే వాహనాలకు త్వరలోనే చరమగీతం పాడాలనే కార్యాచరణ టిటిడి రూపొందిస్తోంది. ఇందు కోసం యాత్రికులు కూడా వీలైనంత వరకు విద్యుత్ వాహనాలను వినియోగించుకునే దిశగా టిటిడి అవగాహన కల్పించనుంది. తిరుపతినుండి తిరుమలకు ఘాట్‌లో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరిగిపోతోంది.పర్యావరణం కూడా కలుషితమవుతోందని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమల కొండపై వాయు,వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాలవినియోగంపై టిటిడి అధికారులు ఇప్పటికే దృష్టిపెట్టారు. దశాబ్ధకాలం క్రిందటి వాహనాలను, కాలంచెల్లిన వాహనాలను తిరుమలకు దాదాపు అనుమతించడం లేదు. అలిపిరి వద్ద రవాణాశాఖ, పోలీసులు తనిఖీ చేసి ఆ తరువాత అనుమతినిస్తున్నారు. ఘాట్‌లో సామర్థ్యం లేని వాహనాలను అలిపిరిలోనే నిలిపివేసి ఆర్టీసి బస్సుల్లో, ప్రత్యా మ్నాయాలు చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలను పూరి



స్థాయిలో కాలుష్య రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనే సిఎం చంద్ర బాబునాయుడు సూచనలు టిటిడికి స్పష్టంగా తెలిపారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సిఎం సూచనలు అమలుచేసేదిశగా కార్యాచరణ సిద్దంచేసుకుంటున్నారు. ఇప్పటికే తిరుమలకు 50వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. మరో వంద వరకు టిటిడి అధికారుల కార్లు , రెండువందలపైగా ద్విచక్ర వాహ నాలు కూడా విద్యుత్‌తో నడిచేవి వినియోగిస్తున్నారు. గతంలోనే తిరు మలకు విద్యుత్ వాహనాలు నడపాలని ప్రభుత్వం సంకల్పిం చింది. సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలవుతోంది. ఇక పూర్తిగా పాత డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాలను కూడా మెల్లగా తిరుమలకు అనుమ తించకూడదని నిర్ణయించారు. ప్రస్తుతం ఆరువేలవరకు రోజువారీగా యాత్రికుల వాహనాలు, ట్యాక్సీలు దేశంలోని అనేక రాష్ట్రాల నుండి పెట్రోల్,డీజిల్‌తో నడిచేవి తీసుకువస్తున్నారు. 450వరకు ఆర్టీసి బస్సులు డీజిల్‌తో నడిచేవి తిరుగుతున్నాయి. స్థానికంగా తిరుపతి-తిరుమల మధ్య నాలుగువేల వరకు ట్యాక్సీలు, వాహనాలు డీజిల్, పెట్రోల్‌వి నడుపుతున్నారు.దీనివల్ల ఘాట్‌లో, తిరుమల కొండపై కాలుష్యం శాతం పెరిగిపోతోందనేది పర్యావరణ శాస్త్రవేత్తల అంచనా. దీన్ని తగ్గించేందుకు, పచ్చదనం పెంపొం దించడంతోబాటు పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను వినియోగంలోకి తీసుకురావాలని టిటిడి అధికారులు తీవ్రంగా ఆలోచన చేస్తున్నారు. 2026 ఫిబ్రవరి లోపు పాత డీజిల్, పెట్రోల్ వాహనాలను ఘాట్‌లో అనుమతించరా దనేది కూడా ఒక అంశంగా చర్చించనున్నారు. శుక్రవారం ఈ విషయంపై తిరుమలలో రవాణాశాఖ, ఆర్టీసి, కేంద్రరహదారులమం త్రిత్వశాఖ అధికారులతో అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## తీవ్రంగా గాయపడి...! చెరువు బురదలో చిక్కిన ఏనుగు

- చెరువు నుండి వెలుపలికి తీసుకురావడానికి ఫలించని యత్నం
- కుంకీ ఏనుగులు వచ్చినా ఫలితం శూన్యం
- అక్కడే మకాం వేసి పర్యవేక్షిస్తున్న అటవీశాఖ అధికారులు





చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:
అటవీ ప్రాంతంలో తీవ్రంగా గాయపడిన ఓ పెద్ద ఏనుగు యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో వున్న గుడ్డివాని చెరువులో చిక్కుకొంది. చెరువులోని బురదకుంటలో చిక్కుకున్న ఏనుగు అక్కడి నుండి బయటికి రావడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆ ఏనుడు అక్కడే చెరువులో కూరుకుపోయింది. బురదకుంటలో కూరుకున్న ఏనుగును రక్షించ డానికి రంగంలోకి దిగిన అటవీశాఖ, పోలీసు అధికారులు చేసిన ప్రయత్నాలు ఆదివారం ఫలించలేదు. చివరికి తిరుపతి జువాలజికల్ పార్కు నుండి రెండు కుంకీ ఏనుగులను తెప్పించి క్రేన్ సహాయంతో చెరువులో చిక్కుకున్న ఏనుగును రక్షించడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. చెరువు బురదలో చిక్కుకున్న ఏనుగును రక్షించి బయటికి తీసుకురావడానికి ఆదివారం రాత్రి అటవీశాఖ, పోలీసు అధికారులు అక్కడే మకాం వేశారు. వివరాలిలా వున్నాయి. యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిసరాల్లో తమిళనాడు రాష్ట్ర సరిహద్దు అడవులు వున్నాయి. ఈ అడవుల నుండి తరచు ఏనుగులు తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతానికి వచ్చి తిరిగి వెళ్తుంటాయి. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం ఓ పెద్ద ఏనుగు అటువైపు వచ్చింది. తమిళ నాడు రాష్ట్ర అటవీప్రాంతంలోని ఈ పెద్ద ఏనుగు తీవ్రంగా గాయప డటంతో ఆ ఏనుగు నడవడానికి సైతం ఇబ్బంది పడుతుంది. ఈ పరిస్థితిలో శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో ఈ పెద్ద ఏనుగు తెల్లరాళ్ళపల్లి గుడ్డివాని చెరువులోకి దిగింది. చెరువులోపలికి వెళ్ళిన ఏనుగు అక్కడ బురద ఎక్కువగా వుండటంతో అక్కడి నుండి బయటపడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. ఆదివారం తెల్లవారుజాము అటువైపుగా వెళ్ళిన స్థానికులు చెరువు కుంటలో ఏనుగు చిక్కుకొని వున్న విషయంను గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసి ఇటు చిత్తూరు అటవీశాఖ అధికారులు, అటు తమిళనాడు రాష్ట్ర అటవీశాఖ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని ఏనుగును రక్షించడానికి ప్రయత్నాలు చేపట్టారు. చెరువుకు బాగా లోపల ఏనుగు వుండటంతో మానవ సాధ్యం కాదని గుర్తించిన అటవీశాఖ అధికారులు ఏనుగును చెరువు నుండి బయటికి రప్పించడానికి కుంకీ ఏనుగులను తెప్పించాలని నిర్ణయించారు. ఆ మేరకు తిరుపతి నుండి రెండు కుంకీ ఏనుగులు కృష్ణ, అభిమన్యులను తెల్లరాళ్ళపల్లి అటవీ ప్రాంతంకు తెప్పించి క్రేన్ ద్వారా చెరువులో చిక్కుకున్న ఏనుగును రక్షించడానికి అటవీశాఖ, పోలీసు శాఖ అధికారులు ప్రయత్నాలు చేశారు. క్రేన్ సహాయంతో చెరువులోని ఏనుగును బయటికి తీసుకువచ్చే ప్రయత్నం విఫలమైంది. క్రేన్ విరిగిపోవడంతో ఈ ప్రయత్నం మానుకుని, చెరువులో చిక్కుకున్న ఏనుగును ఎలా రక్షించాలనే విషయంపై ఇటు అటవీశాఖ, అటు పోలీసు శాఖ అధికారులు ఇతర ప్రయత్నాలు ప్రారంభించారు. అప్పటికే చీకటి పడటంతో ఇక ఏనుగును చెరువు నుండి బయటికి తీసుకువచ్చే ప్రయత్నం చేసినా ఫలితం వుండదని భావించి సోమవారం తెల్లవారుజాము నుండి చెరువులోని ఏనుగును బయటికి తెచ్చే ప్రయత్నం చేయాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అటవీశాఖ, పోలీసు అధికారులు ఆదివారం రాత్రి అక్కడే మకాం వేశారు. చెరువులో చిక్కుకున్న ఏనుగును రక్షించే పనులు అటవీశాఖ సిపిఎఫ్ యశోద ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, ఎఫ్‌ఆర్‌ఓలు థామస్, పట్టాభిలు పర్యవేక్షిస్తుండగా యాదమరి ఎస్‌ఐ ఈశ్వర్‌యాదవ్ తన సిబ్బందితో ఏనుగు సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు.

## ముసారతో సరిపెట్టిన 'దిత్వా' తుఫాను



ముసారను లెక్క చేయక పొలం పనులు చేసుకుంటున్న అన్నదాత

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త
దిత్వా తుఫాను ముంచేస్తుందని ప్రకటనలు జారి కావటంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. నార్లు పోసుకున్న రైతులు ఎన్ని రోజులు ఈ వర్షం అని మధనపడగా నాట్లు వేసుకున్న రైతులు మునిగి పోతామేమో అనే సందిగ్ధంలో ఉండగా దిత్వా తుఫాను ముసారతోనే సరిపెట్టింది. అయితే శ్రీకాళహస్తిలో నవంబర్ మాసంలో రుతుపవనాలతో కురిసే సాధారణ సగటు వర్షపాతం 332.3 మి.మి. కానీ రెండు తుఫాన్లు వచ్చినా సాధారణం కూడా నమోదు కాలేదు.శనివారం సాయంత్రానికి కేవలం 173 మి.మీలకే పరిమితమైంది. అయితే అక్టోబర్ మాసంలో సాధారణ వర్షపాతం 230మి.మీలు కాగా 600 మీ.మిలకు పైగా కురియటంతో చెరువులు నిండుగా ఉన్నాయి. తుఫాను హెచ్చరికతో శనివారం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కురిసిన వర్షం కేవలం సుమారు 50 మి.,మీలు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి మాత్రం భక్తుల తాకిడి తగ్గలేదు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు ఆదివారం 23వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.సుమారు 4వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి.

### పొలం పనుల్లో రైతులు . . .

శ్రీకాళహస్తి పరిసరాల్లో ఓ వైపు తుఫాను హెచ్చరికలు ప్రకటించిన పంటలు వేసిన రైతులు వాటిని ఎలా కాపాడుకోవాలనే తపనలో ముసారలో కూడా పొలం పనులను మానలేదు. నాట్లు వేసుకున్న వారు. ఆ పంటను ఎలా కాపాడుకోవాలనేదిశగా పనుల్లో కనబడ్డారు. అయితే ముసారతోనే తారు రోడ్లు అన్ని ధ్వంసం అయ్యాయి. బురదమయంగా మారాయి.

### ఇటు ముసార అటు చలి!

శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో ఆదివారం నాటి వాతావరణాన్ని గమనిస్తే ఉదయం నుంచి ముసారతో మబ్బులేసుకోగా మరో వైపు చలి వణికించింది. ఎక్కడా ఎసిలు కానీ ఫాన్లు కాని తిరగటం కనబడలేదు. చలితో పాటు ఈదురు గాలులు భయంకరంగా వీచటం గమనించదగ్గ విషయం.అయితేఇప్పటికే చెరువులు నిండిన సమయంలో మళ్ళీ దిత్వా తుఫాన్‌తో అత్యధిక వర్షపాతం నమోదైతే పరిస్థితి ఏమిటని సందిగ్ధంలో పడ్డ ఇరిగేషన్ అధికారులు ఆదివారం రాత్రికి ఊపిరి పీల్చుకున్నారు.

## కోదండరామస్వామి ఆలయంలో విశేష పూజలు

కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



పులిచెర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ కురవపల్లి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మార్గశిర మాసం మొదటి శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి పూజ వైభవంగా నిర్వ హించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వ హించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. ఆలయ ప్రధానార్చకులు రాజశేఖర దీక్షితులు సత్యనారాయణ స్వామి పూజ జరిపించి పూజ యొక్క విశిష్ట గురించి భక్తులకు వివరించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఉభయదారులుగా రాయచోటికి చెందిన హేమావతి, జీవన్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ముస్లీం ఓబిసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా కబీర్



చిత్తూరుహెల్త్, నవంబర్ 30 ప్రభాతవార్త: ఆల్ ఇండియా పస్మంద ముస్లీం ఓబిసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జాతీయ అధ్యక్షుడిగా యాదమరి మండలం 14 కండ్రిగ ముస్లీంవాడకు చెందిన కబీర్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు షేక్ సయ్యద్ ఎపి ఆల్ ఇండియా పస్మంద ముస్లీం ఓబిసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కబీర్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కబీర్ మాట్లాడుతూ ముస్లీంల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, నవంబర్ 30 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్..తప్పిన ప్రమాదం

శాంతిపురం, నవంబర్ 30 ప్రభాతవార్త




కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో మండ లంలోని ఏడవమైలు వద్ద తిరుపతి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను ఓటిప్పర్ వాహనంఢీకొంది. అయి తే ప్రయాణీకులంతా క్షేమంగా బయట పడ్డారు. కెజిఎఫ్ వైపు నుంచి వచ్చిన టిప్పర్ బస్సునుఢీ కొనడంతో అద్దాలు పగిలాయి. అనంతరం పోలీసు లు ట్రాఫిక్‌ను క్లియర్ చేసి కేసు నమోదు చేశారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో హాకింగ్స్ స్కూల్ ప్రతిభ

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త



కర్ణాటకలోని కోలారు పట్టణంలో జరిగిన 12వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంఫియన్‌షిప్2025 పోటీల్లో హాకిం గ్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని ఛైర్మన్ ఎస్‌డి హాఫీజ్ తెలిపారు. కరాటే మాస్టర్ రాజు, సౌమ్యల నేతృత్వంలో సుమారు 28మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. 8మంది ప్రథమ, 8మంది ద్వితీయ, 12మంది తృతీయ స్థానంలో నిలిచారన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించడం పట్ల ఛైర్మన్ విద్యార్థులను, కరాటే మాస్టర్లను అభినందించారు.

## కంగుంది కొండపై కార్తీక దీపోత్సవం

కుప్పం, నవంబర్ 30ప్రభాతవార్త

మండలంలోని కంగుంది కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద డిసెంబర్ 3వతేది సాయంత్రం కార్తీక దీపోత్సవం, గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు. బుధవారం 3న స్థానిక ఆలయాల్లో అభిషేకం, పూజలు, సాయంత్రం లక్ష దీపాల వెలిగింపు, కార్తీక దీపోత్సవం, అన్నదానం, ఉత్సవ ఊరేగింపు, మహిళలకు వస్త్ర వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## దిత్వా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

తవణంపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త:

దిత్వా తుఫాను పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా వుండాలని స్థానిక ఎస్సై చిరంజీవి అన్నారు. దిత్వా తుఫాను దూసుకొస్తున్న నేపథ్యంలో మండలంలో పలు గ్రామాల్లో తమ సిబ్బందితో కలసి పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే మండలంలో చెరువులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలెవ్వరూ చెరువులు, నీటికుంటలు, వాగులు,వంకల వద్దకు వెళ్ళకుండా వుండాలన్నారు.వర్షాలు కురుస్తున్న సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళకుండా ఇంట్లోనే వుండాలని ఎస్సై సూచించారు

## టువీలర్..లారీ ఢీ.. వ్యక్తి దుర్మరణం

పెద్దపంజాణి, నవంబర్ 30 ప్రభాతవార్త



పుంగనూరు - పలమనేరు జాతీయ రహదారిలో ముత్తుకూరు క్రాస్ వద్ద లారీ, టు వీలర్ ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలం లోని ఓబులాపురంకుచెందిన వెంకటరమణ కుమారుడు వెంకటేష్ (33) ముత్తుకూరు నుంచి దాణా తీసుకుని టువీలర్‌లో వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి ఓ కుమార్తె, ఓ కుమారుడు కలరు. వెంకటేష్ మృతితో గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి.

## శివాలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట



బైరెడ్డిపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త మండలంలోని పాతపేట గ్రామంలో వెలసిన శివాలయంలో నూతన ధ్వజస్థంభాన్నిఆదివారం ఘనంగా ప్రతిష్టించారు. తెదేపా మండల కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి చేతుల మీదుగా గ్రామస్తులు ఈకార్యక్రమం చేపట్టారు.గ్రామపెద్దలు, తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లిలో నీటి కటకట

బైరెడ్డిపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త మండల కేంద్రం బైరెడ్డిపల్లిలో గతవారం రోజులుగా ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా ఉన్న చెరువులో బోర్లు ఉన్నాయి. ఈ బోర్ల నుంచే నీటి సరఫరా కొళాయిల ద్వారా అయ్యేది. ప్రస్తుతం చెరువు నిండడంతో బోర్లు స్టార్ట్ చేసేందుకు అవకాశం లేదు. ఈ విషయంగా పంచాయతీ కార్యదర్శి మహేష్‌ను వివరణ కోరగా కొత్త బోరు మోటారు కొనుగోలు చేశామని దాన్ని సచివాలయం వద్దగల బోరు వద్ద బిగించి రెండు రోజుల్లో నీరు అ ందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం

సోమల నవంబర్ 30 (ప్రభాతవార్త)

ద్విత్వ తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి మండలంలో ఎడతెరిపిలేని వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తమైందనే చెప్పాలి. ముఖ్యంగా రైతులు వరి కోతల సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షంతో వరి కంకులు తడిసిపోయి మొలకెత్తి ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు.టమోటాపంటలో నీరు చేరడంతో పంట పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది. పాడి రైతుల అవస్థలు చెప్పనలివి కాదు. ముసురు ఇలాగే కొనసాగితే మరిన్ని సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది

## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

సదుం నవంబర్ 30ప్రభాతవార్త

దిత్వ తుఫాను పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అత్యవసర సమయంలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని,అదేవిధంగా వాగులు వంకల దగ్గర ప్రజలు అప్రమత్తంగాఉండాలని చెప్పారు .వర్షాలకు ఆయా పంచాయతీలో ఉన్న సచివాలయ అధికారులు మండల ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించాలని, కోరారు. రాత్రిపూట ఉద్యోగస్తులు అందరూ తమ సచివాలయంలోనే అందుబాటులో ఉండాలని చెప్పారు. పొంగేందుకు తెగేందుకు సిద్ధంగా ఉన్న చెరువుల వద్ద అధికారులు కాపలా పెట్టాలని సూచించారు.

## దిత్వా తుఫాను ప్రభావితం



పూతలపట్టు, నవంబర్ 30, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఉన్న సచివాలయాలలో విఆర్ఓ ఉండివాళ్ల వాళ్ల గ్రామాల ప్రజలకు దిత్వ తుఫాను ప్రభావతంతో వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తాసిల్దార్ రమేష్ బాబు హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. అపరిమితంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోండి సురక్షితంగా ఉండాలన్నారు. అదే విధంగా పోలీసు శాఖ వారు కూడా ఒక కానిస్టేబుల్ పెట్టడం జరిగిందని, ఎంపీడీవో కూడా పంచాయతీ కార్యదర్శులు సచివాలయంలో ఉండాలని సూచించారు.

## హెడ్మాస్టర్ల సంఘ నేతలకు సన్మానం

చిత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త:

ఎపి హెడ్మాస్టర్స్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా విధులు నిర్వర్తించిన వారికి ఆదివారం ప్రస్తుత హె




డ్మాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. చిత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా హెడ్మాస్టర్ల సంఘ అధ్యక్షులు అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సురేష్‌ల ఆధ్వర్యంలో జిల్లా హెడ్మాస్టర్ల సంఘ సమావేశం జరిగింది. హెడ్మాస్టర్ల సంఘం ఏర్పాటై 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో ఈ సమావేశంను ప్లాటినం జుబ్లీ సమావేశంగా నిర్ణయించారు. ఈ ప్లాటినం జుబ్లీ సమావేశంలో జిల్లా హెడ్మాస్టర్ల సంఘానికి ఇది వరకు అధ్యక్షులుగా విధులు నిర్వర్తించిన వారిని పిలిచి సత్కరించి సన్మానించారు. ఈ మేరకు సీతాపతినాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వీరరా ఘవులు, కృష్ణంనాయుడు, త్యాగరాజరెడ్డి, భాస్కర్‌రావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెడ్మాస్టర్ల సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పబ్లిక్ హెల్త్ నర్స్ జానకి సేవలు ఆదర్శనీయం



సదుం నవంబర్ 30 ప్రభాత వార్త

మండల పరిధిలో చెరుకు వారి పల్లి పిహెచ్సి లో పని చేస్తూ పదవీ విరమణ చేసిన పబ్లిక్ హెల్త్ నర్స్ సి.జి.జానకి సేవలు ఆదర్శనీయమని చెరుకువారి పల్లి పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చరణ్ అన్నారు. ఆదివారం సదుం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో పదవి విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నోడల్ ఆఫీసర్ గా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సీజే జానకి శ్రీనివాసులు దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నీలకంఠ, శిఖామణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు రషీద్, మనీషా, దీప,శ్రీవాణి, విద్య, హరిప్రియ, జానకి, నర్సులు హేమలత, సరస్వతి, రుక్మిణి ఓబులమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వీరభద్రస్వామి ఆలయపూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



చిత్తూరురూరల్, నవంబరు 30 ప్రభాతవార్త: చిత్తూరు నగరం, ఓబనపల్లి కాలనీలోని శ్రీవీరభద్ర స్వామి దేవస్థానంనందు నిర్వహించిన మొదటివార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీసభ్యులు, స్థానిక నాయకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిననంతరం ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, జనసేన నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టండి

*గంగాధర నెల్లూరు, నవంబరు 30 ప్రభాతవార్త:* దిత్వా తుఫాను నేపథ్యంలో నేడు రేపు కురవనున్న భారీ వర్షాల వల్ల మండలంలో ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్ల కుండా మండల స్థాయి అదికారులు ప్రత్యేక చర్యలు పేపట్టాలని స్థానిక ఎంపిడిఓ మనేహర్ గౌడ్ అన్నారు.అధికారులు అప్రమత్తంగా వుండి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని అలాగే మండలంలో ప్రమాదంగా వున్న చెరువులను గుర్తించి తమకు తెలపాలని పశువులు గొర్రెలు లాంటి మూగజీవాలకు నష్టం వాటిల్ల కుండా చర్యలు చేపట్టాలని తుఫాను ప్రభావం ముగిసే వరకు ప్రతి అధికారి గ్రామాలలో అందుబాటులో వుండి ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపట్టాలన్నారు.

## వైసీపీ సీనియర్ నేత సుదర్శన్‌రెడ్డి వర్ధంతి వేడుకలు



నారాయణవనం, నవంబర్ 30 ప్రభాతవార్త: సత్యవేడు నియోజవర్గం నారాయణవనం మండలానికి చెందిన వైఎస్సార్ సీనియర్ నాయకులు మాజీ డీసీసీబి డైరక్టర్, మాజీ ఎంపీపీ పెల్లేటి సుదర్శన్‌రెడ్డి ద్వితీయ వర్ధంతిని ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నారాయణవనం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆయన భారీ చిత్రపటానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆయన తనయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ పైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్‌లు ఉదయం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే నారాయణవనం, కీలగరం, అరణ్యం కండ్రిగ పాలమంగళంలో వైఎస్సార్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేదలకు వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పి.దివాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు గణేశన్ శారదమ్మ, సాయి రవికుమార్, కుప్పుస్వామిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రమేష్‌బాబు, మురళీ, ఏలుమలై, నాగూరు, రామ్మూర్తిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక పరమసము ద్రం కస్తూరిబా గురుకుల బాలికల పాఠ శాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం అలరించింది. 6-10తరగతి చదివే బాలబాలికు చక్కెర, వంటనూనె, మైదా పిండి వినియోగించ కుండా బలవర్ధకమైన పది రకాల ఆహార పదార్థాలు తయారు చేసి స్టాల్స్ ఏర్పాటుచేశారు. వీటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఒకేషనల ట్రైనర్ సాయికుమారి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జనసేన పార్టీ సీనియర్ నేత డా॥ సుభాష్‌రాజ్ పేర్కొన్నారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనసేన నాయకులతో కలసి ఆయన వంద మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము వెయ్యి మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నేతలు హరిబాబు, ప్రవీణ్, హరి, చందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోడికూయకముందే కమీషనర్ రోడ్డుబాట

– పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ..మాంసం దుకాణాల తనిఖీ !!

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త




కుప్పం మున్సి పల్ కమీషనర్ శ్రీనివాసరావు ఆదివారం కోడికూ యకముందే రోడ్డు బాట పట్టారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టే పారిశుద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించారు.సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల తో కుప్పాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీ చేయడమే తమ లక్ష్యమన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్త కన్పించకుండా శుభ్రం చేయాలని కార్మికులను ఆదేశించారు. అలాగే రోడ్లపై చెత్తను పడేయరాదని మున్సిపల్ ఇ -ఆటోలకు చెత్తను అందించాలని దుకాణదారులకు సూచించారు. అనంతరం పట్టణంలోని పలు చికెన్, మటన్, చేపల దుకాణాలు తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన మాంసాహారాలనే అందించాలని అది కూడా నిర్ణీత ధరలకే విక్రయించాలని ఆదేశించారు.

# చిత్తూరును ఐటి హబ్‌గా మార్చాలన్నదే నా లక్ష్యం

– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



చిత్తూరురూరల్, నవంబరు 30ప్రభాతవార్త: చెన్నై, బెంగళూరు వంటి మెట్రో మహానగరాల మధ్య వున్న చిత్తూరును ఐటి హబ్‌గా మార్చాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్ నందు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చిత్తూరులో వున్న విద్యాఅవకాశాలు, విద్యార్థుల లక్ష్యాలు, అందుబాటులో వున్న నైపుణ్యాలు, కావలసిన సౌకర్యాలు, యువత ఆకాంక్ష తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. మెట్రో నగరాల మధ్య వున్న చిత్తూరుకు ఐటి, పారిశ్రామికపరంగా కంపెనీలు త్వరలో వస్తాయని, సంప్రదింపులు జరుపుతున్నామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.

**96మందికి ఉద్యోగనియామకాలు:**

ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్‌లో నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 96మందికి ఉద్యోగ నియామకపత్రాలను ఎమ్మెల్యే జగన్‌మోహన్ అందజేసారు. జాబ్‌మేళాకు , టాటా, విప్రోవంటి 11 కంపెనీలు పాల్గొని ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా 167మంది హాజరై తమ పేర్లను నమోదు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఎస్డీవో గుణశేఖర్, డిపివో చైతన్య, కార్పొరేటర్ శశి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మీ, మహిళా విభాగం అధ్యక్షురాలు లీలావతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గీతా జయంతి

తిరుపతి, నవంబర్ 30 ప్రభాతవార్త



తిరుపతి రాములవారి దక్షిణమాడా వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో గీతా జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సామూహిక గీతా పారాయణా కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని సామూహికంగా విష్ణు సహస్రనామము మరియు భగవద్గీత పారాయణం చేసి లక్ష్మీ స్తోత్రంతో పూజ పూర్తి చేసి నీరాజనాలు సమర్పించి భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం గావించారు ఈ కార్యక్రమంలో కుమార్ ధర్మాధికారి పద్మావతి పీజీ అండ్ డిగ్రీ కళాశాల పూర్వపు ప్రిన్సిపల్ డాక్టర్ చిత్రపు స్వరాజ్యలక్ష్మి, బిజెపి నాయకులు రాయలసీమ రంగస్థల కళాకారుల చైర్మన్ గూండాల గోపీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి సి ఆర్ కే శేషగిరి. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యురాలు భాగవతుల జయలక్ష్మి, డి లీలావతి, అపర్ణ, సభ్యులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్, డైమండ్స్‌లో అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన

తిరుపతి విద్య, నవంబర్ 30 ప్రభాతవార్త



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,తిరుపతి షోరూం లో నవంబర్ 29 నుండి డిసెంబర్ 07, 2025 వరకు అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన"ను ఘనంగా ప్రారంభించారు. బంగారం,వజ్రాలు, అన్కట్ వజ్రాలు, జాతిరత్నాలతో కూడిన అరుదైన ఆభరణాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ ప్రదర్శన నగిషీ నైపుణ్యం,కళాత్మకత, సాంప్రదాయం, ఆధునికతల సమ్మేళనంగా నిలుస్తోంది.ప్రతి ఆభరణం తనలోని హుందాతనం,మహిమ, శిల్పకళతో ఆకట్టుకునేలా రూపొందించబడింది.ఈ ప్రదర్శనను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ టీం మెంబర్స్,ఉన్నత అధికారులు,శ్రేయోభిలాషుల సమక్షంలో కస్టమర్లు ముఖ్య అతిథులుగా ప్రారంభించారు.ప్రారంభోత్సవం సందర్భంగా వారు మాట్లాడితూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆభరణాల రంగంలో నమ్మకానికి, నాణ్యతకు,వినూత్నతకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రెష్యా లోని జాతిరత్నాభరణాలు, ఎత్నిక్స్‌ని హస్తకళా ఆభరణాలు,డివైన్ లో భారతీయ ప్రాచీన సంప్రదాయాన్ని ప్రతిబింబించే అద్భుత నగలు,చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రదర్శన సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. అన్ని బంగారు, అన్కట్ మరియు రత్నాభరణాల తయారీ చార్జీలపై 30 శాతం వరకు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపును సంస్థ ప్రకటించింది. కొనుగోలు దారుల కోసం ఇది ఒక విశేషమైన అవకాశం గా నిలుస్తోంది. షరతులు వర్తిస్తాయి అని అన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు

తిరుపతి విద్య నవంబర్ 30 ప్రభాతవార్త



నేషనల్ సంస్కృత వర్సిటీ లో నవంబర్ 23 నుండి 30 వరకు లవ్ ఆల్ – సర్వ్ ఆల్ వీక్"ను విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో భాగంగా హాస్టల్ విద్యార్థులకు మిఠాయిల పంపిణీ, విశ్వ విద్యాలయ కార్మికులు, సులభ్ సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బందికి టీ,స్నాక్స్ పంపిణీ,అవసరమైన వారికి బట్టలు,పేదలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టబడినాయి.నవంబర్ 29న, విశ్వవిద్యాలయం ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం – క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపస్ నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా ప్రొ. వెంకట్రావు, ప్రొ. బాలిచక్రవర్తి, ప్రొ. నారాయణ, డా. బాలదత్తాత్రేయ, డా. టీ. శివకుమార్ విచ్చేశారు. నవంబర్ 30న, వృక్షారోపణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గౌరవ ఉపకులపతి ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, డీన్ ప్రొ. శుక్లా, యోగవిజ్ఞాన విభాగాధిపతి డా.తపన్ కుమార్ గడై, డా. శివకుమార్ ప్రారంభించారు.భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జీవితము, సామాజిక శ్రేయస్సుపై ఆయన ప్రభావం" అనే అంశంపై విద్యార్థుల కోసం డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాలను డా.ఆర్. లక్ష్మీనారాయణ సమన్వయం చేయగా, విశ్వవిద్యాలయం సేవాభావాన్ని ప్రోత్సహించే బాధ్యతాయుత వారాన్ని విజయవంతంగా ముగించింది.

## కార్లపై విరిగి పడ్డ చెట్టు కొమ్మ

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ కార్‌పార్కింగ్ వద్ద ఆదివారం కురుస్తున్న వర్షాలతో పార్కింగ్ చేసిన కార్లపై చెట్టు కొమ్మలు విరిగి పడటంతో కార్లకు తీవ్ర నష్టం వాటిల్లింది. శ్రీకాళహస్తీశ్వరాలయం కార్‌పార్కింగ్‌కు గుత్తకు ఇచ్చి రూ.1.56కోట్లు కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేసుకున్నారు. కానీ వారికి తగిన స్థలం చూపలేదు. మల్టి పార్కింగ్ భవనాలు ఏళ్ళ తరబడి ప్రకటనలకే పరిమితమౌతుంది. ఇక టెండర్ దారుడు పొన్నాలమ్మ గుడి వద్ద శ్రీరాములు అలయం, రాజగోపురం వద్ద వాహనాలు ప్రవేశిస్తూనే పార్కింగ్ ఫీజులు వసూలు చేసుకుంటారు తప్ప పార్కింగ్ స్థలం ఎక్కడ అక్కడ సదుపాయాలేమిటి? అనేది పట్టించుకోరు. ఈ నేపధ్యంలో రెండు రోజులుగా దిత్వా తుఫాను హెచ్చరికలు ఉన్నాయి.అయితే వాటిని లెక్క చేయక భక్తులు వస్తున్నారు.ఆదివారం సన్నిధివీధిలోని రెండవ గోపురం గోడ పక్కన భక్తులు కార్లు పార్కింగ్ చేసి దర్శనాలకు వెళ్ళారు. తిరిగి వచ్చే సరికి పెద్ద చెట్టుకొమ్మ విరిగి పడి కార్లు దెబ్బతిన్నాయి.జనసంచారం లేని సమయంలో సంఘటన చోటు చేసుకుంది కాబట్టి సరిపోయింది. లేకుంటే ఇబ్బంది కల్గేది.తాము ఎంతో దూరం నుంచి ఇస్తే ఇలా జరిగిందని భక్తులు వాపోయారు.

## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ స్ఫూర్తిదాయకం.

.ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించాలి..
బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి.

తిరుపతి, నవంబర్ 30 ప్రభాతవార్త



ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినెలా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నదని బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనస్సులోని భావాలను తెలియజేస్తూ దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడే మన్ కి బాత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం జరిగే మన్ కి బాత్ కార్యక్రమాన్ని తాము తప్పకుండా వీక్షిస్తున్నామని ప్రధానమంత్రి కొత్త విషయాలను తెలియజేస్తున్నారని తెలియజేశారు. మన్ కీ బాత్ కార్యక్రమం స్ఫూర్తిదాయకమంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, పురోహితుడు సురేష్ స్వామి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, చంగల్రాయ ఆచారి, విగ్రహాల కళ్యాణి లోకప్రభాకర్ లక్ష్మయ్య అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి వెంకటరత్నం,చెంగల్ రాయులు లోకనాథం , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని

ట్రాఫిక్ సి.ఐ. సంజీవ

తిరుపతి విద్య, నవంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక అవిలాల తిరుపతి లోని భాష్యం బ్లూమ్స్‌లో భాష్యం చైర్మన్ రామకృష్ణ సూచనల మేరకు జోనల్ ఇంచార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 29,30 తేదీలలో జరిగిన ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ మీట్ కి ముఖ్య అతిధిగా ట్రాఫిక్ సి.ఐ. సంజీవ పాల్గొన్నారు.సంజీవ మాట్లాడు తూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆటల్లో గెలుపోటములు సహజమని ఆటల్లోని సహజ వ్యాయామం వల్ల శరీరం తీరుగా ఎదుగుతుందని రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తోటి పిల్లలతో ఆడుకోవడం వలన సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయాని,బృందంతో కలిసి పనిచేయడం బృందానికి నాయకత్వం వహించడం వంటి లక్షణాలు పిల్లల్లో సహజ సిద్ధంగానే పరిణితిని పెంచుతాయాని అన్నారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజానికి కీలకం

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త



సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి కీలకమైనదని బాధ్యతా యుతమైనదని 2000 డిఎస్సి ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఇక్కడి బాబు అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సిల్వర్‌జూబ్లి సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో పాతికేళ్ళు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు సంబరాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను చర్చించుకున్నారు. ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాతికేళ్లుగా తాముపని చేసిన చోట అనుభవాలను పంచుకున్నారు. 2000 డిఎస్సి ఉపాధ్యాయులు తమ సమస్యల సాధనకు ఎన్నో ఉద్యమాలు చేపట్టారు. ముఖ్యంగా జీత భత్యాలు చెక్ సెంటర్ ద్వారా పొందటాన్ని వ్యతిరేకించి ఆన్‌లైన్ ద్వారా ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలకు జమచేసే విధానాన్ని తీసుకురావటంతో 4 సంవత్సరాల అప్రెంటీస్‌షిప్ విధానంతో చాలీ చాలని జీతంతో కుటుంబపోషణ భారమైన నేపధ్యంలో పోరాటాల ద్వారా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి, అప్రెంటీస్ షిప్ విధానాన్ని 2ఏళ్ళకు తగ్గించుకోవటంలో విజయం సాధించామని చర్చించుకున్నారు. ఈవిధానాన్నే రద్దు చేయించటంలో కీలక భూమిక పోషించి నేటి ఉపాధ్యాయ వర్గానికి మార్గదర్శకంగా మారిందని వివరించారు.

## సుదర్శన క్రియతో మానవాళికి ప్రశాంతత

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త



మానవాళి మనుగడకు ప్రశాంతతను ఆరోగ్యాన్ని అందించే మహోన్నత ప్రక్రియ 'సుదర్శన క్రియ' అని మాస్టర్ క్రాంతి అన్నారు. మూడు రోజుల పాటు మీడియా కోసం 'దిహార్ట్‌ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్' కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలను మాస్టర్ క్రాంతి పర్యవేక్షణలో న్యాయవాది రాజేశ్వరరావు సహకారంతో బజారు వీధిలోని ఒరుగంటి చెంగయ్య శ్రేష్టి సత్రంలో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల వల్ల ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్,కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుందని వివరించారు. యాంటీ ఆక్సిడెంట్ల పెరుగుదల,రోగనిరోధక వ్యవస్థ బలపడుతుందన్నారు. నిద్ర నాణ్యత పెరుగుతుందన్నారు. మెరుగైన గుండె ఆరోగ్యం ఊపిరి తిత్తుల సామర్థ్యం పెరుగుతుందని మెదడు పరి తీరు మెరుగుపడి జ్ఞానపకశక్తి,శ్రద్ధ, ఏకాగ్రత అలాగే మానసిక,శారీరక విశ్రాంతి లభిస్తుందన్నారు. ముఖ్యంగా భావోద్వేగ నియంత్రన వ్యక్తుల మధ్య మానవ సంబంధాలు ఏర్పడతాయని వివరించారు.ఈ కార్యక్రమాల్లో గురూజీ శివశంకర్ గురూజీ సూచనలను మాస్టర్ వివరించారు.

## ఎంఎల్‌ఏను సత్కరించిన మార్కెటింగ్ కమిటి డైరెక్టర్

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి డైరెక్టర్‌గా ఏర్పేడు మండలం మేర్లపాకకు చెందిన భాగ్యలక్ష్మిని నియమించినందుకు ఆదివారం ఊరందూరులోని ఎంఎల్ఏ స్వగృహంలో సత్కరించారు. నూతనంగా ఎంపిక చేసిన భాగ్యలక్ష్మిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దుశ్శాలువతో సత్కరించారు. మేర్లపాక గ్రామంలో భాగ్యలక్ష్మి భర్త కే.కే. రమణ బొజ్జల కుటుంబానికి మద్దతుగా ఉన్నారు.తనను సన్మానించటం కాదు.ప్రభుత్వ పథకాలను రైతులకు అందించటంలో మీరు జవాబుదారి తనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ జయచంద్రనాయుడు ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు,శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్‌లు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త





శ్రీకాళహస్తిలోని గివింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వృద్దులకు తిరుపతికి చెందిన పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యాశాఖ హెచ్ ఓడి అముదవల్లి సారధ్యంలో అన్న దానం ఏర్పాటు చేసారు. ఆమె కుమారుడు జి,విఘ్నేష్ పిహెచ్‌డిల మొదటి ఫెలోషిప్ అందుకున్న సందర్భంగా శ్రీకాళహస్తిలోని వృద్దులకు భోజనాలు ఏర్పాటు చేసారు. అలాగే చలి కాలం కావటంతో దుప్పట్లు అందించారు.వృద్దులతో కలసి భోజనం చేసారు.వారి ఆరోగ్యాల గురించి తెలుసుకున్నారు.వారికి వృద్ధా శ్రమం అందిస్తున్న సేవలు,సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.వృద్దులు పిహెచ్‌డి సాదించిన విఘ్నేష్‌ను ఆయన తల్లి అముదవల్లిని సత్కరించారు.

## ఎపిటిఎఫ్‌చే బాలూకు సన్మానం

తొట్టంబేడు,నవంబర్ 30 ప్రభాతవార్త




ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో జవాబుదారి తనంతో పని చేస్తూ భాషా సేవలందిస్తూ రాణిస్తున్న ఉపాధ్యాయుడు కయ్యూరి బాల సుబ్రమణ్యంను ఆదివారం ఎపిటిఎఫ్ సత్కరించింది.స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బాలసుబ్రమణ్యం సేవల గురించి మాట్లాడుతూ ఆట పాటలతో చదువులను అందిస్తూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఆవార్డు అందుకోవటంమే కాకుండా అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా నియామకం సందర్భంగా ఉపాధ్యాయులు సత్కారం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ బాలు చేసిన సేవలతో ఉపాధ్యాయ సంఘాలకు ఎంతో మంచిపేరు వచ్చిందన్నారు.ఆయన ఎక్కడ పని చేసినా చిన్నారుల తల్లిదండ్రుల హృదయాల్లో నిలిచిపోతారన్నారు.అంతేకాక చిన్నాఉలకు బొమ్మలతో ఆట పాటలతో అక్షరాలు నేర్పుతూ రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బాల సుబ్రమణ్యంను దుశ్శాలువతో సత్కరించి మెమొంటోను అందించారు.అలాగే ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు ప్రభు ప్రసాద్‌ను సత్కరించారు. ఈకార్యక్రమూల్లో ఎపిటిఎఫ్ నాయకులు రామదాసు, ఉదయ్‌కుమార్, మునిరాజా, నాగసత్య, భాస్కర్, వెంకటాద్రి,గోపాల్, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటయ్య చెంచురాజు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 1నుండి 6 వరకు క్రిస్మస్ సంబరాలు

తిరుపతి విద్య నవంబర్ 30 ప్రభాతవార్త



బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు డిసెంబర్1నుండి 6వరకు జరుగుతాయని ఎం ఏ అనిల్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు.బిషప్స్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోనూ యునైటెడ్ క్రిస్మస్ సంబరాలు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఎం ఏ అనిల్ పాల్ తెలిపారు. డిసెంబర్ 1న శ్రీకాకుళం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం నందు ఆర్ గంజి యజ్ఞ ఆధ్వర్యంలో, డిసెంబర్ 2న సిటీ చర్చ్ విజయనగరం రెవరెండ్ జాన్ మోజెస్ దుస్సి ఆధ్వర్యంలో, 3న విశాఖపట్నంలోని సబ్బవరం కల్వరి అపోస్టికల్ చర్చి నందు బిషప్ ఎంఎ జాన్ పాల్ సహకారంతో,4న రాజమండ్రి బిషప్ పొన్నగంటి బాబ్జి ఆధ్వర్యంలో, 5న బిషప్ జార్జ్ పాపఫ్ ఆధ్వర్యంలో, 6న విశాఖపట్నంలోనిమురళి నగర్ పాస్టర్ ఐజక్ ఆధ్వర్యంలోజరగనున్నాయని, ఈ కార్యక్రమాల అన్నిటికీ ముఖ్య అతిథిగా బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని,వారి అమూల్య సందేశాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఆయా జిల్లాల బిషప్స్,పాస్టర్లు పాల్గొంటారని తెలిపారు.

# తిరుపతి డివిజన్

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఖబడ్దార్

భక్తిశ్రద్ధలతో జాతర వేడుకలు ,సిఐ సురేష్‌కుమాం

చంద్రగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త:



చంద్రగిరి జాతర వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఖబడ్దార్ అంటూ సిఐ సురేష్‌కుమార్ హెచ్చరించారు. చంద్రగిరిలో మంగళవారం రాత్రి నుండి జరుపతలపెట్టి జాతర వేడుకలపై సిఐ సురేష్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన జాతర వేడుకలకు సంబంధించి చేపట్టిన చర్యలను వివరించారు. జాతర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం 100 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రదేశాలలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా ఆ రోజున వాహనాల రాకపోకలను దారి మళ్ళించనున్నట్లు తెలిపారు. ఆకతాయి చేష్టలతో అవాంఛనీయ సంఘటనలకు, ఘర్షలకు పాల్పడితే అరదండాలు తప్పవనీ, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కొంత మందిని బైండోవర్ చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో జాతర వేడుకలు జరుపుకోవడం కోసం చేపడుతున్న పోలీసు చర్యలను గౌరవించి సహకరించాలని కోరారు.

## నేడు పింఛన్లు అందరికి పంపిణీ చేయాలి : ఎంపీడీవో

కేవీబీ పురం, నవంబరు 30 ప్రభాతవార్త:

మండలంలో సోమవారం పింఛన్ల పంపిణీకి పంచాయతీ అధికారులు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో మాలతి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఆలస్యం చేయకుండా అందరికి పింఛన్లు పంపిణీ చేయాలని ఆమె కోరారు. రెండు రోజులుగా గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు లోపించకుండా పని చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి పైపులు లీకేజీ కాకుండా చూసి నీటి కాలుష్యం అరికట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు.

## ప్రతి ఒక్కరూ వేడి నీటిని తీసుకోవాలి : వైద్యాధికారి

కేవీబీ పురం, నవంబరు 30 ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల నీటి కాలుష్యంతో జ్వరాలు, జలుబులు సోకుతుందని దీంతో వేడినీటిని వేడి తాగాలని కేవీబీ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చలిగాలులు తీవ్రత అధికంగా ఉంటుందని తప్పకుండా వర్షానికి ఎవరు బయట రాకుండా, ఇంటి వద్దనేఉండాలని తెలిపారు. గ్రామాల్లో సంబంధిత ఏఎన్ఎంల ద్వారా ఆరోగ్య సూత్రాలసేవలను వాడుకుని అవసరమైతే ప్రాథమిక ఆరోగ్యానికి రావాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారులు, వృద్ధులు, గర్భవతులు ఆరోగ్య సూత్ర నియమాలను పాటించి వ్యాధుల బారిన పడకుండా చూడాలని ఆయన కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధులకు వైద్య సదుపాయాలు ఉన్నాయని, వైద్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు: కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, నవంబర్,30 ప్రభాతవార్త :



"దిత్వా" తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు పరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు "దిత్వా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా, రెవెన్యు, మండల కేంద్రాలకు వెళ్లరాదని ఆయన తెలిపారు.

## మాంసాహారాల విక్రయశాలలో అధికారుల తనిఖీలు!

తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 30 ప్రభాతవార్త :



ఇటీవల చేపలు, మాంసాహారం కొన్ని దుకాణాలలో చాలాకాలం నిల్వ ఉన్న, అదేవిధంగా సిఫుడ్స్ ప్యాకెట్స్‌లలో నాణ్యతలేనివి,విక్రయిస్తున్నారని చాలామంది జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రంకి ఫిర్యాదు అందడంతో ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతి జిల్లా ఆహార భద్రత ఇన్స్పెక్టర్ మద్దిలేటి తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , జిల్లా వినియోగదారుల సంఘ అధ్యక్షులు పి. రాజారెడ్డి,లీలా మహల్ సర్కిల్‌లో గల పలు షాపులలో తనిఖీలు చేశారు. కొన్ని షాపులలో చాలా రోజులు నిల్వ ఉన్న కుళ్ళిన చేపలకు రక్తం రంగు పూసి తాజాగా కనిపించినట్లు, నాణ్యత ప్రమాణాలు లేనివి, అదేవిధంగా డి ఫ్రిడ్జ్‌లో ఉంచి ప్యాకెట్స్ లలో విక్రయించే దుకాణంలో,సీ ఫుడ్స్ గా అపోలో చేపలు,రొయ్యలు, లాంటివి ఫంగస్‌తో ఉండి వాటిని విక్రయి స్తున్నట్లు గమనించి ఆ షాపులపై,ఆహార భద్రత ఇన్స్పెక్టర్ మద్దిలేటి కేసులు నమోదు చేశారు. ప్యాకెట్స్‌లలో విక్రయించే సీఫుడ్స్, మాంసాహారాల ప్యాకెట్సలపైన, సరఫరా చేసిన వారి చిరునామా గాని , పంపిణీ చేసిన తేది వివరాలు చట్టరీత్యా ఉండాలి, కానీ వాటిపైన లేనందువలన, తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అప్పటికప్పుడు వారిపై జరిమానా విధించారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ నాణ్యతలేని మాంసం, చేపలు, రొయ్యలు,చికెన్ తినడం వల్ల క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు.

## బాలాజీ నగర్ వాసులకు ముంపు నుండి రక్షణ...

రేణిగుంట నవంబర్ 30 ప్రభాతవార్త...



రేణిగుంట పంచాయితీ సిబిఐడి కాలనీ వెనుక వైపు ఉన్న బాలాజీ నగర్ ముంపు ప్రాంతానికి రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పరిష్కారం చేశారు. ఇటీవల మెంతా తుఫాన్ కారణంగా బాలాజీ నగర్ లోతట్టు ప్రాంతం పూర్తిగా జలమయమైంది. కొన్ని ఇల్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అప్పటినుండి బాలాజీ నగర్ వాసులు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదు. మరల దిత్వ తుఫాను కారణంగా వర్షపు నీరు చేరే ప్రమాదం ఉండడంతో రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి శాశ్వత పరిష్కారం కోసం ముంపు నీరు వెళ్లడానికి మర్రిగుంట కలుజును దగ్గరుండి ఎత్తించి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం, ముళ్ళ కంపలు, జెసిబి తో శుభ్రం చేయించి, పూడిక తీయించి నీరు సులభంగా దిగువ ప్రాంతానికి వెళ్లేలా మార్గం సుగమం చేయించారు. కార్యక్రమంలో ఆర్ఐ జయ కృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచలయ్యను హత్య చేయడం అమానుషం....

రేణిగుంట నవంబర్ 30 ప్రభాతవార్త..




నెల్లూరు ప్రజానాట్యమండలి నాయకులు పెంచలయ్యను హత్య చేయడం అమానుషమైన చర్యగా సిపిఎం, ఐద్వా, సిఐటియు నేతలు అభివర్ణించారు. రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం పెంచలయ్య హత్యను ఖండిస్తూ సిపిఎం అనుబంధ సంస్థలు నిరసన వ్యక్తం చేశారు. గంజాయి మాఫియా హత్య కావించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ వైఫల్యం అని వ్యాఖ్యానించారు. నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఓవి రమణ, సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సిఐటియు మండల కన్వీనర్ సెల్వరాజ్, ఆవాజ్ సంఘం మండల నేత దిలీప్ భాషా, సిపిఎం మండల మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, ఐద్వా మండల అధ్యక్షురాలు భారతి, గిరిజన సంఘం నాయకురాలు దీప, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ దేశం సామాజిక కార్యక్రమాలు

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 30 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను అందించుటకు నాయకులు వర్షాన్ని సైతం లెక్క చేయక పరుగులు తీస్తున్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం ముసారతో ఇబ్బంది పడుతున్నా లెక్క చేయక మునలిపేడు గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని ఇళ్ళ వద్దకు వెళ్ళి ప్రభుత్వం నూతనంగా రూపొందించిన 'హౌసింగ్‌యాప్‌లో' ఫోటోస్ అప్‌లోడ్ చేసారు.ఈ కార్యక్రమాల్లో మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పేరం నాగరాజు నాయుడు సారధ్యంలో బూత్ ఇన్‌చార్జి వై.మనోహర్‌నాయుడు, ఎం.నాగరాణి,సి.చెంగల్‌రాయులు, బాషా,వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి!



సూళ్లూరుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని రైల్వేగేటు సమీపంలో ఉన్న కృష్ణ లాడ్జిలో గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండటాన్ని ఆదివారం పోలీసులు గుర్తించారు. లాడ్జిలోని 101 నంబర్ రూములో 50 నుంచి 55 సంవత్సరాల వయస్సున్న మహిళ మృతిచెందింది. ఈమె ఎర్రని చీర ధరించి ఉంది. తమిళనాడు ప్రాంతానికి చెందిన మహిళగా పోలీసులు భావిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ కొండప్పనాయుడులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, లాడ్జిలో నిబంధనల ప్రకారం రూమ్ తీసుకున్న వారి పేర్లు కాని, ఆధార్ నంబర్లు కాని రిజిస్టర్‌లో నమోదు కాలేదు. దీంతో పోలీసులు అసలు ఈ మహిళ ఏ ప్రాంతానికి చెందినది, ఇక్కడికి ఎందుకొచ్చిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గూడూరు డివిజన్

## మండల రైతు సంఘం అధ్యక్షుడిగా శ్రీధర్‌రెడ్డి



కోట, నవంబర్ 30 ప్రభాతవార్త: కోటల మండల తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షుడిగా మారంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని నియమించినట్లు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ప్రకటించారు. ఆ మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి చేత ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.తనకు పదవి ఇచ్చిన ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్‌రెడ్డి, మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భౌగోళిక పరిస్థితులను తీసుకొని జిల్లాల విభజన చేయాలి



గూడూరు, నవంబర్ 30 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో మంత్రి వర్గ కమిటీలో కొత్త జిల్లాలు మరియు రెవిన్యూ డివిజన్‌లు ఏర్పాటుకు తీర్మానాలు చేస్తూ ఆదేశాలను ఇచ్చారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు రకరకాల వాదనలతో కొందరు వ్యతిరేకిస్తూ కొందరు స్వాగతిస్తూ ప్రభుత్వానికి తమ అభిప్రాయాలు వివిధ రూపాలలో తెలియపరుస్తున్నారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో గతంలో పాలన చేసిన పాలక ప్రభుత్వాలు ప్రస్తుతం పరిపాలిస్తున్న పాలక ప్రభుత్వాలు వారి వారి పార్టీలు గెలుపు కోసం అనేక వాగ్దానాలు చేస్తున్నారు. రాష్ట్ర పాలక ప్రభుత్వాలు ప్రాంతాల వారిగా శాస్త్రీయమైన భౌగోళిక పరిస్థితులు అధ్యయనం చేయాలని, ఆ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసారు.

## గూడూరును...తిరుపతిలో విలీనం చేసిన పాపం వైసీపీదే : ఎమ్మెల్యే పాశం




గూడూరు, నవంబర్ 30 ప్రభాతవార్త: గూడూరును తిరుపతి జిల్లాలో కలిపిన పాపం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అని ఇటీవల నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చొక్కాలు పట్టుకోవాలని మాట్లాడారని అప్పుడు ఎందుకు ఆ పని మీరు చేయలేదని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రశ్నించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కలిపిన పాపం వైసిపి పార్టీది అని దీనివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ అంశంపై వైసిపి నాయకులు ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ చొక్కాలు పట్టుకొని ఎమ్మెల్యే నిలదీయాలని అన్నారని అయితే అప్పుడు తిరుపతి జిల్లాలో కలిపినప్పుడు మీరు ఏమి చేస్తున్నారు అని ఎద్దేవ చేసారు. ఏ ఒక్క వైసీపీ నాయకుడు కూడా ఎందుకు మాట్లాడలేదని వైసీపీ చేసిన పనికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని తెలిపారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని గూడూరు మాదని మాట్లాడుతున్న ఈ నాయకులు గత ఐదు సంవత్సరాలుగా ఎక్కడికి వెళ్లారో ఆత్మ విమర్శ చేసుకోవాలని ప్రజల ఆకాంక్షను రెండుసార్లు అసెంబ్లీలో తెలియజేశామని ఇప్పుడు కూడా మరల ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి ప్రజల కోరికను తెలియజేస్తామని అన్నారు. అవసరమైతే రాజకీయాల నుండి తప్పుకుంటాను అన్న మాటకు కట్టుబడి ఉన్నానని ప్రజలతోనే ఉంటానని పేర్కొన్నారు. దీనిపై రాజకీయాలు చేసి వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, రహీం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రూరల్ ఎస్సై




గూడూరు రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతయ్య మాట్లాడుతూ భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలుల దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. గూడూరు రూరల్ ప్రాంతాల ప్రజలు వాగులు,చెరువులు మరియు వరద ప్రభావిత ప్రాంతాల వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే, వెంటనే గూడూరు రూరల్ 9440796344 పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



చిల్లకూరు, నవంబర్ 30 ప్రభాతవార్త: మండలంలోని ఏరూరు గ్రామం జిల్లా పరిశుద్ధ యోహాను లూథరన్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ బృందంచే ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చక్కెర, బిపి పరీక్షలు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమం సంఘ పెద్ద లలితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనేక మంది గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ప్రియాంక, మల్లికార్జున, సాయి రేవంత్ పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఓ



గూడూరు రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త : దిత్వా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో తుపాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకి దిత్వా తుఫాను ప్రభావం ఎక్కువ ఉందని వాతావరణ శాఖ హెచ్చరిం చిందని, దీనివలన మన ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా గ్రామ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని అన్నారు.

## కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు : ఎమ్మెల్యే




గూడూరు, నవంబర్ 30 ప్రభాతవార్త: పార్టీకి కష్టపడి పని చేసిన వారందరికీ తగిన గుర్తింపు ఇస్తున్నామని పార్టీ అనుబంధ విభాగాల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి పార్టీ అనుబంధ సంఘాల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి పార్టీకి కష్టపడి పని చేసిన వారందరికీ పలు విభాగాల్లో పదవులు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, రహీం, శివకుమార్, పలు మండలాల నాయకులు నూతనంగా ఎంపికైన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**- పలు స్వచ్ఛంద సంస్థలు, పలు రాజకీయ పార్టీలు తీర్మానం**



గూడూరు, నవంబర్ 30 ప్రభాతవార్త: పట్టణంలోని షాదీ మంజిల్ నందు గూడూరును జిల్లా కేంద్రం చేయాలని లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని అంశంపై పలు రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. పలువురు తమ అభిప్రాయాలు తెలియజేశారు. జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కన్వీనర్‌గా దశరథ రామిరెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ గూడూరు ను జిల్లా కేంద్రం చేయాలని కాని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని దీని కొరకు జేఏసీ ఏర్పాటు అయిందని రేపటినుండి పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి ప్రజల ఆకాంక్షను తెలియజేస్తామని ప్రభుత్వం స్పందించి ప్రజల కోరికను నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు జోగి శివకుమార్, కెవిపిఎస్ నాయకులు ఆదపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, బి.చంద్రయ్య, పలు రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఉద్యోగ సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జయమ్మ హత్యకేసులో అంతుపట్టని అంశాలెన్నో!

శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో గురువారం జరిగిన హత్యకేసులో అంతుపట్టని అంశాలెన్నో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ హత్య ఎందుకు జరిగింది? ఏదైనా లాభాన్ని ఆశించి జరిగిందా? లేక బయటి వారు చేసారా? అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. అయితే ఇది ఓ పథకం ప్రకారం జరిగిందనేది సంఘటనా స్థలాన్ని, జరిగిన తీరు పరిశీలిస్తే ఎన్నో అనుమానాలు ఉన్నాయి. ముఖ్యంగా హత్యకు పాల్పడిన వారు ఆనవాలు కనబడకుండ పోలీసు జాగిలాలు గుర్తించకుండా, కారం చల్లటం అనేది ఎంతో అనుభవం ఉన్నవారికి తప్ప తెలియదు. ఇక ఆరోజు వేకువ జాము 3 గంటల వరకు జయమ్మ ఫోన్ అందుబాటులో ఉంది. తరువాత స్విచ్ ఆఫ్, ఆమె ఫోన్‌ను కూడా దుండగలు తీసుకెళ్లారంటే ఎంత పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకున్నారనేది కళ్ళకు కట్టినట్లు తెలుస్తుంది. పార్టీ మండల అధ్యక్షుడి తల్లి హత్యకు గురైతే , వైకాపా పార్టీ ఎందుకు మౌన ముద్రలో ఉందనేది జనానికి అంతుపట్టని ప్రశ్నగా మిగిలింది. పోలీసులు అయితే అన్ని కోణాల నుంచి కేసు ఛేదించుటకు ప్రయత్నిస్తున్నారు.

**జయమ్మ హత్యకేసు ఛేదనకు ప్రత్యేక దళాలు:**
**డివైయస్‌పి నరసింహమూర్తి**

శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగలోని మహదేవరెడ్డి దంపతులపై దుండగుల దాడి కేసును పోలీసులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విచారిస్తుందని డివైయస్‌పి నరసింహమూర్తి ఆదివారం మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలో క్రైం ఛేదనలో ఎంతో అనుభవం ఉన్న మూడు టీంలను నియమించాని వివరించారు. ఈ కేసుకు సంబంధించి పాత నేరస్తులను, అలాగే పాతకేసుల్లో ఉన్న వారిని, కుటుంబంలో తగాదాలున్న వారిని సాంకేతికంగా విచారణ జరుపుతున్నట్లు వివరించారు. ప్రతి రోజూ రాత్రి 12గంటల వరకు ఈ కేసు ఛేదనలో నిమగ్నమై ఉన్నామన్నారు. ఈ కేసును తాము ఆషామాషిగా తీసుకోలేదన్నారు.

## వరాహస్వామి ఆలయ దర్శనం వేళలు రాత్రి 11వరకు పొడిగించాలి

**-సినీనిర్మాత అంబికాకృష్ణ**

తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల పుణ్యక్షేత్ర ప్రాశస్త్యం దృష్ట్యా తొలుత భూవరాహస్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం ఆలయాన్ని రాత్రి 11గంటల వరకు తెరచి ఉంచి దర్శనం కల్పించాలని సినీనిర్మాత,మాజీ ఎంఎల్ఎ అంబికా కృష్ణ కోరారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య పెరగడంతోబాటు వరాహస్వామిని కూడా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రతిరోజూ రాత్రి 9గంటలకే ఆలయాన్ని మూసివేస్తుండటంతో చాలావరకు భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. శ్రీవారిఆలయాన్ని అర్ధరాత్రి 12గంటల వరకుతెరచి భక్తులకు దర్శనాలు చేయిస్తున్న అధికారులు వరాహస్వామి ఆలయాన్ని కూడా రాత్రి వేళ 11గంటల వరకు భక్తులను అనుమతించేలా చూడాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఆలయ అర్చకులు, ఆగమపండితులతో కూడా చర్చించి అభిప్రాయాలతో మంచి నిర్ణయం తీసుకోవాలని ఆదివారం ఉదయం తిరుమలలో ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

## తుఫాను ప్రభావంతో అధికారులు అప్రమత్తం



తడ, నవంబర్ 30 ప్రభాతవార్త : దిత్వా తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల అధికారులు అప్రమత్తమయ్యారు తుఫాను ప్రభావంతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. మండల తహశీల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ సచివాలయం సిబ్బంది రాత్రి వేళల్లో గ్రామాల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టారు ఆదివారం రాత్రి అండగుండాల సచివాలయం సిబ్బందితో పాటు గ్రామ టిడిపి నాయకులు పర్వతరెడ్డి కోటేశ్వర్‌రెడ్డి, చెంగయ్య, శ్రీనివాసులు, వేణుగోపాల్, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ




వెంకటగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త: తుఫాను కారణంగా భారీ వర్షాలు పెనుగాలులు విస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటగిరి సీఐ ఏవి రమణ తెలిపారు. వెంకటగిరిలోని సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా వరదల్లో ఎవరు దిగరాదని సూచించారు. కైవల్యా నది, గొడ్డేరు వాగుల వద్దకు ఎవరు వెళ్ళరాదని తెలిపారు. కైవల్య నది, గొడ్డేరు వాగులు పక్కన నివాసం ఉంటున్న వారు వరదలు వస్తాయని సురక్షిత ప్రాంతాలకు రావాలని సూచించారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రాణం నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు

బాలాయపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త: దిత్వ తుఫాను కారణంగా మండలంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, జూనియర్ కళాశాలలకు డిసెంబర్ ఒకటో తేదీ సోమవారం సెలవులు ఇస్తున్నట్లు ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు.కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు విద్యాసంస్థలకు సెలవు లు ప్రకటించినట్లు తెలిపారు.ప్రైవేటు విద్యాసంస్థలవారు కూడా సెలవులు ఇవ్వాలని తెలిపారు.

## పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వాకాడు, నవంబర్ 30 ప్రభాతవార్త: మండలంలోని కోడెవాక గ్రామంలో ఆదివారం షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. దాతలు కోట మండలం విద్యానగర్ గ్రామానికి చెందిన చిల్లకూరు సాయిరెడ్డి దాతృత్వంతో దాదాపు 50 మంది పేద వృద్ధులకు దుప్పట్లును సంస్థ ప్రతినిధులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అల్లం రమణయ్య, ప్రతి నిధులు పెల్లూరు కోటిరెడ్డి, వెంపులూరు బాబురావు, పెళ్లూరు బాబురెడ్డి, అల్లం శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికపై అప్రమత్తంగా ఉండాలి



దొరవారిసత్రం, నవంబర్ 30 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండలంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న ప్రభావంతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మండల పరిధిలోని తీర ప్రాంతంలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాకు అత్యధికంగా ఉండడంతో ఆస్తి నష్టంగాని ప్రాణనష్టం గాని జరగకుండా ఉండేందుకు అధికారులు ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని మండల తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా మండలంలోని ప్రతి గ్రామానికి ఇన్చార్జిని నియమించినట్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మండలంలోని కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయగలరని తెలిపారు.

## తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి



కోట, నవంబర్ 30 ప్రభాతవార్త: తుపాను ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోట మండల తహశీల్దార్ కె.జయ జయరావు కోరారు. జిల్లాకు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సముద్ర తీరప్రాంతమైన కోట మండలంలో తహశీల్దార్ జయజయరావు ముందస్తు సహాయక చర్యలు చేపట్టారు. అన్ని శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. గోవిందుపల్లి గ్రామం వద్ద ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు.

## ప్రసన్న ప్రకటనపై హర్షం

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త : గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపకపోతే గూడూరులో మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దీక్ష చేస్తానని ఇందుకూరుపేటలో ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజలు, పార్టీలకు అతీతంగా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో తాను పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కూడా మాట్లాడి నిరాహార దీక్ష చేపడతానని ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొనడంపై ప్రజలు స్వాగతిస్తున్నారు. గత వైసీపీ పాలనలో కొందరు ఐఎఎస్ అధికారులు జగన్‌మోహన్‌రెడ్డిని తప్పుదోవ పట్టించారని ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తామంతా ఆయనకు మద్దతుగా నిరాహారదీక్షలు కూర్చొంటామని నాయకులు తెలిపారు.

## పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నాయుడుపేట రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని విన్నమాల గ్రామంలో నూతనంగా నిరిమంచిన గ్రామదేవత పోలేరమ్మ ఆలయం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుధాకర్, నాగరత్నమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి రెండురోజుల పాటు పోలేరమ్మ, పోతురాజుల విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ జరిపి కుంభాభిషేక వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కంప సుధాకర్ వెల్లడించారు. తాను పుట్టి పెరిగిన గ్రామానికి తనవంతుగా సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు.

## తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఓజిలి, నవంబర్ 30 ప్రభాతవార్త : తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని ఓజిలి మండల బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్‌కుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భారీ వర్షాలకు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీలు, జూనియర్ కాలేజిలకు సెలవులు ప్రకటించారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సూళ్లూరుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త : దిత్వా తుపాను ప్రభావం సోమవారం వరకు సూళ్లూరుపేట ప్రాంతంపై ఉంటుందన్న హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, కమిషనర్ చిన్నయ్య, సిఐ మురళీకృష్ణ తదితరులు ఆదివారం సూళ్లూరుపేటలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. కాళంగి నది, నెర్రికాలువ, పాముల కాలువలకు వరదలు వచ్చే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మండల పరిధిలోని దొండకాలువ, మల్లికాలువ పొంగి ప్రవహించే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అత్యవసర సమయాల్లో తహశీల్దార్ కార్యాలయంలో, మున్సిపాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తుపాను కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం తెలియజేసి సాయం పొందాలని అధికారులు కోరారు.

## వృత్తి వైద్యం... ప్రవృత్తి పశుపోషణ

**- ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ వైద్యులు డా॥ ఆర్.కె. రావ్**




డా॥ ఆర్.కె.రావ్

వి.కోట, నవంబర్ 30 ప్రభాతవార్త : తన వృత్తి వైద్య వృత్తి అయినా ప్రవృత్తిగా పశుపోషణను ఎంచుకున్నారు. దీనికితోడు సొంతంగా రెస్టారెంట్ ఏర్పాటుచేసి పదిమందికి ఉపాధి కల్పిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ముందుకుసాగుతున్నారు వి.కోట పట్టణంకు చెందిన ప్రముఖ వైద్యులుడా॥ ఆర్.కె. రావ్. పేదకుటుంబంలో పుట్టి, అంచెల అంచెలుగా ఎదిగి డా॥ ఆర్.కె.రావ్ నెల్లూరు జిల్లాలోని మారుమూల ప్రాంతం అన్నవరంలో ఓ నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ప్రభుత్వ బడుల్లోనే తన విద్యను కొనసాగించారు. ఎంబిబిఎస్‌లో పిజి చేశారు. అనంతరం కుప్పం పిఇఎస్ వైద్యకళాశాలలో వైద్యుడిగా విధుల్లో చేరారు. అనంతరం వి.కోట ప్రాంతంలోని పేదలకు తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో వి.కోటలో ఆర్.కె.హాస్పిటల్‌ను ప్రారంభించారు. గుండె సంబంధిత వ్యాధుల నిపుణులైన డా॥ ఆర్‌కె రావ్ ఎంతోమంది ప్రాణాలు కాపాడారు. కోవిడ్ సమయంలో రోగులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. డా॥ ఆర్‌కె రావ్ సతీమణిడా॥ షాలిని కూడా పేదలకు వైద్యం అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. కుప్పం పట్టణంలో రెస్టారెంట్ ప్రారంభించి పలువురికి ఉపాధి కల్పించారు. ఇదిలా ఉండగా డా॥ ఆర్‌కెరావ్ పాడిపరిశ్రమపై తనకు ఉన్న మక్కువతో సుమారు 100 ఆవులను పోషిస్తున్నారు. రోజూ 500లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోంది. మరో పక్క వ్యవసాయ పొలాల్లో సైతం సేం ద్రీయ వ్యవసాయం చేయిస్తున్నారు. జీవితంలో ఎత్తుకు ఎదిగినాడా॥ ఆర్‌కె రావ్ తన గ్రామీణ నేపథ్యం మరువక వ్యవసాయం, పశుపోషణపై దృష్టి సారించి అందరి మన్ననలు పొందుతున్నారు.

## భారతరత్న వాజ్‌పాయ్... విగ్రహానికి శంకుస్థాపన



రేణిగుంట, నవంబర్ 30 ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహానికి రేణిగుంట మండలం మర్రిగుంట జాతీయ రహదారుల కూడలి వద్ద బిజెపి నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. జాతీయ రహదారుల నిర్మాణ కర్తగా భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో రాష్ట్రంలోని 26 జిల్లాలలో వాజ్ పాయ్ విగ్రహ నిర్మాణాలకు బిజెపి అధిష్టానం నిర్ణయించింది. అందులో భాగంగా మరిగుంట జాతీయ రహదారుల కూడలి వద్ద అత్యంత వైభవంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, అస్సాం నుండి ముంబై వరకు జాతీయ రహదారులకు రూపకల్పన చేసిన శిల్పిగా అటల్ బిహారీ వాజ్‌పేయిను అభివర్ణించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి దయాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యరెడ్డి, బిజెపి స్పోక్స్ పర్సన్ జల్లి మధుసూదన్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు రాజా రాయల్, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, బిజెపి నేతలు ముదిరాజ్, ఆనంద్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన... యువకుడు మృతి

తొట్టంబేడు,నవంబర్ 30 ప్రభాతవార్త: మండలంలోని చిట్టత్తూరు గ్రామానికి చెందిన యువకుడు నరసింహారెడ్డి (35) నవంబర్ 21న తన పంట పొలాల్లో నాట్లు పనులు చేసుకుంటుండగా పిడుగు పాటుకు జేబులోని సెల్‌ఫోన్ ధ్వంసం అయి గాయపడి స్థానికంగా ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి చెన్నై తరువాత తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు సమాచారం అందింది.ఈ సంఘటనతో గ్రామంలోనూ,వారి కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది.